నమస్తే తెలంగాణ
హైదరాబాద్, మంగళవారం, 9 జూలై 2024
TUESDAY, JULY 9, 2024

మాజీ ఎంపీటీసీకి ఎమ్మెల్యే పద్మావతి పరామర్శ

అచ్యుతరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

మేళ్లచెర్వు, జూలై 8 : మండల మాజీ ఎంపీటీసీ సభ్యురాలు మారిశెట్టి శివరాణి భర్త అచ్యుతరావు ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి సోమవారం అచ్యుతరావు చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, శివాలయ రెనోవేషన్ కమిటీ అధ్యక్షుడు శంభిరెడ్డి, నాయకులు కొట్టె సైదేశ్వర్‌రావు, శాగంరెడ్డి గోవింద రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ సైదులు కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

హుజూర్‌నగర్ : పట్టణానికి చెందిన జర్నలిస్ట్ ఎలక సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అతడి కుటుంబ సభ్యులను కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి పరామర్శించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వీఆర్‌ఓలను రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలని ఎమ్మెల్యేకు వినతి...

కోదాడ రూరల్ : వీఆరోఓలను రెవెన్యూలోకి తీసుకోవాలని విఆరోఓ సంఘం రాష్ట్రకన్వీనర్ ఎస్‌కే మౌలాన అధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతికి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో జానీపాష, హుస్సేన్, ముస్తాఫా, మంద వెంకటేశ్వర్లు, నాగార్జున, కిరణ్‌కుమార్,నాగేశ్వర్‌రావు, రామారావు పాల్గొన్నారు.

న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టం తేవాలి

- బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి

సూర్యాపేటలో మాట్లాడుతున్న నూకల సుదర్శన్‌రెడ్డి

సూర్యాపేట లీగల్, జూలై 8 : న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టం తేవాలని పట్టణ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకల సుదర్శన్‌రెడ్డి కోరారు. బార్ అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో భద్రాచలంలో న్యాయవాదిని పోలీసులు సంకెళ్లతో స్టేషన్‌కు తరలించడాన్ని తీవ్రంగా ఖండించారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డపుకు మల్లయ్య, ఉపాధ్యక్షుడు వరప్రసాద్‌రావు, కోశాధికారి వీరేశ్‌కుమార్, మహ్మద్ అబ్దుల్ లతీఫ్, సుంకరి రవి, దండ వెంకట్‌రెడ్డి, కొంపెల్లి వెంకటేశ్వర్లు ఉన్నారు.

కోదాడటౌన్ : పట్టణ బార్ అసోసియేషన్ సభ్యులు సోమవారం విధులు బహిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. రాధాకృష్ణమూర్తి, సీనియర్ న్యాయవాదులు మేకల వెంకట్‌రావు, హనుమంతరావు, ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు, రంజాన్, పాషా, ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు, ఉదారు శ్రీను, యశ్వంత్, ముల్క వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులను బహిష్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జక్కుల వీరయ్య, న్యాయవాదులు కాల్వ శ్రీనివాస్‌రావు, యాదగిరి, సైదులు, అంజయ్య, నాగార్జున పాల్గొన్నారు.

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ : డీఐఈఓ కృష్ణయ్య

సూర్యాపేట అర్బన్ : మొక్క నాటుతున్న డిఐఈఓ కృష్ణయ్య

సూర్యాపేట అర్బన్, జూలై 8 : మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జానపాటి కృష్ణయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన వనమహోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యాదయ్య, ప్రోగ్రాం ఆఫీసర్లు చీకూరి కృష్ణ, నవీన్‌కుమార్, మద్దిమడుగు సైదులు, వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

నాగారం : మండల పరిధిలోని వర్ధమానుకోటలో తాసీల్దార్ బ్రహ్మయ్య మొక్కలు నాటారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జలగం అంబేద్కర్, క్షేత్ర సహాయకుడు బొడ్డుపల్లి రవీందర్, సిబ్బంది మహేశ్, కొమురయ్య, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

నడిగూడెం : ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ సోమయ్య మొక్క నాటారు. ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు, అధ్యాపకులున్నారు.

కోదాడ : కేఆర్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజి ఆవరణలో ప్రిన్సిపాల్ రేపల శ్రీనివాస్ మొక్క నాటారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వేముల వెంకటేశ్వర్లు, అధ్యాపకులు జ్యోత్స్న, గురువయ్య, వాసు, యాదగిరి, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్య పర్చాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి సుధాకర్‌రెడ్డి

నిడమనూరు, జూలై 8 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్య పర్చి, ప్రజా పోరాటాలకు సిద్ధం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని బాలాజీ గార్డెన్స్‌లో సోమవారం జరిగిన సీపీఎం నియోజకవర్గ స్థాయి శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యమని, అందుకు రాజకీయ శిక్షణ తరగతులు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. అంతకు ముందు సీనియర్ నాయకుడు కత్తి లింగారెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. సీపీఎం రాష్ట్ర నాయకుడు మిరియం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి వివిధ అంశాలపై మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ, మర్రి శంకర్, మండల కార్యదర్శి కందుకూరి కోటేశ్, దైద శ్రీను, దుబ్బ రామచంద్రయ్య,

ఆకారపు నరేశ్, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు దైద జానకమ్మ, ఎస్‌కే. బషీర్, నాయకులు పాల్గొన్నారు.

మాజీ జడ్పీటీసీ సురేందర్‌రెడ్డికి సన్మానం

మర్రిగూడ, జూలై 8 : మాజీ జడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి ఐదేండ్ల పదవీకాలం ముగియడంతో సోమవారం మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. పూలమాలలు, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు శిలువేరు విష్ణు, నేనావత్ బంతిలాల్, మాజీ సర్పంచులు నల్ల యాదయ్య, స్వాతీనవీన్‌రెడ్డి, నున్సావత్ సక్కుబాయిబిచ్చునాయక్, శాంతమ్మావెంకటయ్య, పాక నగేశ్, నాయకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ప్రముఖ హోటల్‌లో చిట్యాల మరియు చౌటుప్పల్ నందు పని చేయుటకు వెలకమ్ గర్ల్స్, సర్వీస్ గర్ల్స్ మరియు హెల్పర్స్ వెంటనే కావలెను. సంప్ర: 7675910480.
NT-325870

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
(గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	చౌటుప్పల్ : 9182777638

నూతన ఆవిష్కరణలకు జిల్లా వేదికగా నిలువాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ఇంటింటా ఇన్నోవేషన్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, జూలై 8 : నూతన ఆవిష్కరణలకు జిల్లా వేదికగా నిలువాలని, అందుకోసం విద్యార్థులు ముందుకు రావాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమంలో భాగంగా పోస్టర్‌ను జిల్లా అధికారులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఆవిష్కరణల కోసం ముడు నిమిషాల వీడియో తీసి 9100678543 నంబర్‌కు వాట్సాప్ చేయాలని సూచించారు. వాటిని తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ సెలెక్ట్ చేసి స్వాతంత్ర్య దినోత్సవం రోజు పరేడ్ గ్రౌండ్‌లో ప్రదర్శనకు అవకాశం ఇస్తారని చెప్పారు. విద్యా ర్థులు గైడ్ టీచర్ల సాయంతో మంచి ఆవిష్కరణలను జిల్లా నుంచి పంపి మంచి పేరు తేవాలని కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, జడ్పీ సీఈఓ వీవీ అప్పారావు, డీఆర్‌డీఓ మధుసూదన్‌రాజు, డీఎంహెచ్‌ఓ డాక్టర్ కోటాచలం, డీపీఓ సురేశ్ పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి : కలెక్టర్

సూర్యాపేట : ప్రజావాణిలో స్వీకరించే దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ బీఎస్ లతతో కలిసి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 98 దరఖాస్తులు రాగా అందులో 59 దరఖాస్తులు రెవెన్యూ, ఇతర శాఖలకు 39 వచ్చాయన్నారు. వన మహోత్సవంలో భాగంగా శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసే విధంగా కార్యచరణ రూపొందించాలని సూచించారు. జిల్లాకు 53.45 లక్షల మొక్కలు నాటే విధంగా లక్ష్యం కేటాయించామని, ఇప్పటి వరకు కేవలం 7.98 లక్షల మొక్కలు మాత్రమే నాటారన్నారు. కార్యక్రమాన్ని వేగంగా చేపట్టాలన్నారు.

బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌తో పార్టీ మండలాధ్యక్షుడు రాములు

కేసీఆర్‌ను కలిసిన మల్యాల రాములు

తుంగతుర్తి, జూలై 8 : బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో తుంగతుర్తి మండల బీఆర్‌ఎస్ ఉపాధ్యక్షుడు మల్యాల రాములు సోమవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి అధిక సీట్లు పొందడానికి కృషి చేయాలని కేసీఆర్ సూచించినట్లు పేర్కొన్నారు.

కొత్త చట్టాలు పటిష్టంగా అమలు చేస్తాం: ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

కొత్త చట్టాలపై అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

సూర్యాపేట, జూలై 8 : కొత్త న్యాయ చట్టాలను పటిష్టంగా అమలు చేస్తామని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో కొత్త చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సోమవారం పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. కొత్త చట్టాలపై సిబ్బంది నైపుణ్యం సాధించేలా పోలీసు అధికారులు, సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. వారం రోజుల్లో కొత్త చట్టాల పరిధిలో జిల్లా వ్యాప్తంగా 170కేసులు నమోదైనట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ నాగేశ్వర్‌రావు, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ వీర రాఘవులు, సీఐ చరమందరాజు, రఘువీర్‌రెడ్డి, శ్రీను ఉన్నారు.

ప్రజావాణిలో పది ఫిర్యాదులు

జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా సోమవారం వివిధ ప్రాంతాల నుంచి పది ఫిర్యాదులు స్వీకరించినట్లు ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. ఫిర్యాదులను చట్ట పరిధిలో పరిష్కరించి బాధితులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందిని ఎస్పీ ఆదేశించారు.

ఉపాధ్యాయ వృత్తిలో బదిలీలు సహజం : ఎంఈఓ

మోతె : బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓ గోపాల్‌రావు, సిబ్బంది

మోతె, జూలై 8 : ఉపాధ్యాయ వృత్తిలో బదిలీలు సహజమని ఎంఈఓ గోపాలరావు అన్నారు. మండల పరిధిలోని సిరికొండ జడ్పీహెచ్‌ఎస్‌లో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సోమవారం ఆయన సన్మానించి మాట్లాడారు. కిరణ్‌కుమార్, ఉషారాణి, వెంకటేశ్వర్లు, నర్సయ్య, పద్మ సన్మానించిన వారిలో ఉన్నారు.

అనంతగిరి : మండలంలోని త్రిపురవరం జీడీపీహెచ్‌ఎస్‌లో పనిచేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు వాసంశెట్టి నాగేశ్వర్‌రావు, ఎర్రమల సునీతను సోమవారం పాఠశాలలో విడ్కోలు సమావేశం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనర్సయ్య, ఉపాధ్యాయులు కోటయ్య, మూర్తి, నిరంజన్‌రెడ్డి, ఆశాజ్యోతి, ఉపేందర్, విద్యార్థులు వారిని సన్మానించారు.

పలువురు సీఐల బదిలీ

నల్లగొండ రూరల్, జూలై 8: జిల్లాలో పలువురు సీఐలను బదిలీ చేస్తూ మల్టీజోన్ -2 ఐజీపీ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ సిటీలో వెయిటింగ్‌లో ఉన్న కొండల్‌రెడ్డిని శాలిగౌరారానికి, నల్లగొండలో ఉన్న శ్రీనివాస్‌రెడ్డిని ఐజీ కార్యాలయానికి , నల్లగొండ వన్‌టౌన్ సీఐ సత్యనారాయణను సంగారెడ్డి వీఆర్‌కు, ఇంటలిజెన్స్‌లో ఉన్న రాజశేఖర్‌రెడ్డిని నల్లగొండ వన్‌టౌన్‌కు, హైదరాబాద్ సిటీ వెయిటింగ్‌లో ఉన్న క్రాంతికుమార్‌ను నల్లగొండ ట్రాఫిక్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీరిలో పలువురు సీఐలు సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

శాలిగౌరారం సీఐగా కొండల్‌రెడ్డి

శాలిగౌరారం, జూలై 8 : శాలిగౌరారం సీఐగా కొండల్‌రెడ్డిని నియమిస్తూ జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు శాలిగౌరారం సీఐగా పని చేసిన శ్రీనివాస్‌రెడ్డి బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో కొండల్‌రెడ్డిని నియమించారు.

మూసీ కాల్వకు నీటివిడుదల తేదీలు ప్రకటించాలి

కేతేపల్లి, జూలై 8 : మూసీ కుడి, ఎడమ కాల్వల పరిధిలో సాగునీటి విడుదల తేదీలను ప్రభుత్వం ప్రకటించాలని కేతేపల్లి మాజీ జడ్పీటీసీ కోట మల్లిఖార్జున్‌రావు అధికారులను డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుత సీజన్‌లో వరినార్లు పోసుకునే రైతులు ప్రభుత్వం నీటి విడుదల షెడ్యూల్ ప్రకటించక పోవడంతో అయోమయంలో ఉన్నారని పేర్కొన్నారు. ప్రాజెక్టులో ప్రస్తుతం 638 అడుగుల వరకు నీటిమట్టం ఉన్నందున జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఆయకట్టు రైతుల ప్రయోజనాల కోసం త్వరగా నీటి విడుదల తేదీలు ప్రకటించాలని కోరారు.

సీఐ, కానిస్టేబుళ్లను సస్పెండ్ చేయాలి : జానయ్య

నిడమనూరు, జూలై 8 : దళిత ఎస్‌ఐ మృతికి కారకులైన అశ్వారావు పేట సీఐ జితేందర్‌రెడ్డి, ఐదుగురు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేయడంతో పాటు వారిపై హత్యానేరం కింద కేసు నమోదు చేయాలని బీఆర్‌ఎస్ నాయకుడు కామర్ల జానయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిడమనూరు మండల కేంద్రంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. కుల అహంకారానికి, అవమానానికి గురైనందునే దళిత ఎస్‌ఐ శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడన్నారు. శ్రీనివాస్ కుటుంబానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని కోరారు.

రేషన్ బియ్యం పట్టివేత

కొండమల్లేపల్లి, జూలై 8 : అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని స్థానిక చౌరస్తా వద్ద సోమవారం పట్టుకున్నట్లు ఎస్‌ఐ రామ్మూర్తి తెలిపారు. పెద్దఅడిశర్లపల్లి మండంలోని వద్దిపట్లకు చెందిన రమావత్ ముని, రమావత్ రాజశేఖర్ బొలేరో వాహనంలో 10 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పలుగుతండా నుంచి అక్రమంగా తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రామ్మూర్తి తెలిపారు.

ట్రాన్స్‌జెండర్లకు ధ్రువపత్రాలు అందిస్తున్న మంత్రి కోమటిరెడ్డి

బాలికల చదువుతోనే సమాజంలో మార్పు

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

చిట్యాల, జూలై 8 : బాలికల చదువుతోనే సమాజంలో మార్పు వస్తుందని, పురుషులకు సమానంగా స్త్రీలు చదువుకున్నపుడే సమాజాభివృద్ధి సాధ్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గుండ్రాంపల్లిలో మహిళా శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆడపిల్లలను, మహిళలను సంరక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వారికి తగిన సౌకర్యాలను కల్పించాలని మంత్రి సూచించారు. మహిళా శిశు సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నల్లగొండ జిల్లాలో శిక్షణ పొందిన ట్రాన్స్‌జెండర్లకు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా రూ 2. లక్షల ఆర్థిక సాయం అందించారు. వారికి పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టే బాధ్యతను అప్పగిస్తామని హామీ ఇచ్చారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆర్అండ్‌బీ శాఖ కార్యదర్శి దాసరి హరిచందన, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్ సీ.నారాయణరెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి సక్కుబాయి, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి, డీఎస్పీ శివరాంరెడ్డి, ఎంపీడీఓ ఎస్పీ జయలక్ష్మి, ఎస్పీజీ రెడ్డి పాల్గొన్నారు.

శాలిగౌరారం ఎస్‌ఐపై ఎస్పీకి ఫిర్యాదు

మాట్లాడుతున్న బెల్లి నిఖిత

నల్లగొండ రూరల్, జూలై 8: తనతో అసభ్యకరంగా ప్రవర్తించిన శాలిగౌరారం ఎస్‌ఐ వాసా ప్రవీణ్‌పై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరుతూ శాలిగౌరారం మండలం వంగమర్తి గ్రామానికి చెందిన బెల్లి నిఖిత సోమవారం ఎస్పీకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతనెల 24న ఈ విషయమై ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదన్నారు. దాంతో సదరు ఎస్‌ఐ తనకు విరుద్ధంగా కొన్ని సంఘాలతో ప్రెస్‌మీట్ పెట్టించి తనను మానసిక వేదనకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అతడిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని ఎస్పీకి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. గతంలో డీజీపీకి చేసిన ఫిర్యాదు కాపీని కూడా ఎస్పీకి అందించినట్లు ఆమె పేర్కొన్నారు.

21న ఆషాడమాస బోనాలు

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, జూలై 8 : నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు సంతోశ్ నగర్‌లోని కాళికా మాత ఆలయంలో ఆషాడమాస బోనాలను ఈ నెల 21న నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ ఎల్లపురెడ్డి యాదగిరిరెడ్డి తెలిపారు. బోనాల పండుగకు సంబంధించిన కరపత్రాలను సోమవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చేతుల మీదుగా ఆయన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ గౌరవ సలహాదారులు కందాల లక్ష్మీనారాయణరెడ్డి, గర్రె మురళి, ప్రధాన కార్యదర్శి గోగికార్ పరమేశ్, ఉపాధ్యక్షుడు చెంచల యాదగిరి, పగిళ్ల వెంకన్న, ఏశబోయిన యాదయ్య, మేకల దేవయ్య పాల్గొన్నారు.

నేరేడుచర్లలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయ కమిటీ ఇన్‌చార్జి ఒంటెద్దు నర్సింహారెడ్డి

కాంగ్రెస్ పార్టీవి బరితెగింపు రాజకీయాలు

- బీఆర్‌ఎస్ హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయ కమిటీ ఇన్‌చార్జి నరసింహా రెడ్డి

నేరేడుచర్ల/హుజూర్‌నగర్/గరిడేపల్లి/మఠంపల్లి, జూలై 8 : కాంగ్రెస్ పార్టీ బరితెగించి రాజకీయాలు చేస్తున్నదని, ఇతర పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ప్రలోభాలకు గురి చేస్తూ తమ పార్టీలోకి బలవంతంగా చేర్చుకుంటున్నారని బీఆర్‌ఎస్ హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయ కమిటీ ఇన్‌చార్జి ఒంటెద్దు నర్సింహా రెడ్డి అన్నారు. నేరేడుచర్ల, గరిడేపల్లి, హుజూర్‌నగర్, మఠంపల్లిలో ఆయన సోమవారం బీఆర్‌ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు ప్రచార సభలో పార్టీ మారిన వారి సభ్యత్వం కోల్పోయే విధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పార్లమెంట్‌లో బిల్లు తెస్తామని ప్రకటించిన ఆ పార్టీ అధినేత రాహుల్ గాంధీ తెలంగాణలో పాటించరా అని ప్రశ్నించారు. హర్యానా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరడంతో రాహుల్ గాంధీ స్పందించి వెంటనే ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు సస్పెండ్ చేయాలని వినతి పత్రం అందజేశారని తెలిపారు. అదే తెలంగాణలో వర్తించదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాస్వామికంగా, అశాస్త్రీయంగా బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకుంటున్నారని ఆరోపించారు. తెలంగాణకు రావాల్సిన నీటి వాటా గురించి మాట్లాడకుండా తన గురువు చంద్రబాబుతో తన వాటా గురించి చర్చించారని ఆరోపించారు. పౌర సరఫరా శాఖలో జరిగిన రూ.వెయ్యి కోట్ల కుంభకోణంపై బీఆర్‌ఎస్ పార్టీ చేసిన ఆరోపణలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. అనంతరం ఇటీవల పదవీ విరమణ పొందిన మఠంపల్లి జడ్పీటీసీ జగన్‌నాయక్, ఎంపీటీసీలను ఆయన సన్మానించారు. ఈ సమావేశాల్లో బీఆర్‌ఎస్ నేరేడుచర్ల, మఠంపల్లి మండలాధ్యక్షులు అరిబండి సురేశ్ బాబు, ఇరుగు పిచ్చయ్య, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్లు చందమళ్ల జయబాబు, జక్కుల నాగేశ్వర్‌రావు, మాజీ ఎంపీపీలు లకుమళ్ల జ్యోతీ భిక్షం, చెన్నబోయిన సైదులు, మాజీ జడ్పీటీసీలు జగన్‌నాయక్, కొప్పుల సైదిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ అనంతు శ్రీనివాస్, మాజీ గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ, హుజూర్‌నగర్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, బీఆర్‌ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్, మాజీ సర్పంచ్ కోలాహలం లక్ష్మీనరసింహరాజు, నాయకులు చిట్యాల శ్రీను, లకుమళ్ల రవీందర్, ఇనపాల పిచ్చిరెడ్డి, ఇంజమూరి రాములు, నాగార్జున, మాశెట్టి శ్రీహరి, పెండెం వెంకట్రాములు, పిడమర్తి అంజి, పార్థసారథి, పెండెం వీరయ్య, మండవ నాగేశ్వర్‌రావు, నాగుల్‌మీరా, గాలి రామకృష్ణ, వెంకటేశ్వర్లు, జానకిరాంరెడ్డి, నాగిరెడ్డి, హేమ్లానాయక్, శ్రీనివాసరెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.

సమయ పాలన పాటించని ఉద్యోగులపై చర్యలు

- ఎమ్మెల్యే బీఎల్ఆర్

మున్సిపల్ సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, జూలై 8 : సమయ పాలన పాటించని ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం నుంచి ఉద్యోగులకు బయోమెట్రిక్ విధానం అమలు చేయాలని, మున్సిపల్ ఉద్యోగులందరూ డ్రెస్‌కోడ్ పాటించాలని, కార్యాలయానికి వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. సమయపాలన లేకపోయినా, ప్రజల సమస్యలపై సక్రమంగా స్పందించకపోయినా తక్షణమే కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి బదిలీ చేయిస్తానని హెచ్చరించారు. అనంతరం మండలంలోని అవంతీపురం వ్యవసాయ మార్కెట్‌యార్డును ఎమ్మెల్యే సందర్శించారు. సమయానికి ఉద్యోగులు ఎవరూ లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, సిబ్బంది ఉన్నారు.

అధిక వడ్డీ పేరుతో ఘరానా మోసం

- రూ.50 కోట్లు వసూలు చేసి ఉడాయించిన తండ్రీకొడుకులు
- పట్టుకొని పోలీసులకు అప్పగించిన బాధితులు

బాధితులతో మాట్లాడుతున్న పోలీసులు

మాల్, జూలై 8: తమ సంస్థలో పెట్టుబడి పెడితే అధిక వడ్డీ ఇస్తామని చెప్పి ప్రజల నుంచి సుమారు రూ. 50కోట్ల వరకు వసూలు చేసి మోసగించిన ఇద్దరిని సోమవారం బాధితులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. చింతపల్లి మండలంలోని గొడకొండ్లకు చెందిన మదిని మనీశ్‌రెడ్డి, అతడి తండ్రి సంజయ్‌రెడ్డి నాలుగేండ్లుగా అధిక వడ్డీ పేరుతో ప్రజల నుంచి డిపాజిట్లు సేకరిస్తున్నారు. వంద రూపాయలు పెడితే రెండో నెలలో వారికి రెండు వందలు చెల్లించి ప్రజల నమ్మకాన్ని పొందారు. ఇలా క్రమంగా తమ వ్యాపారాన్ని పెంచుకుంటూ సుమారు 40 మంది ఏజెంట్లను నియమించుకొని మరీ చింతపల్లి, మర్రిగూడ, నాంపల్లి మండలాలతో పాటు రంగారెడ్డి జిల్లాలోని మాడ్గుల్ మండలాల్లో ప్రజల నుంచి సుమారు రూ. 50 కోట్లు వసూలు చేశారు. ఏడు నెలలుగా కనిపించకుండా పోయారు. దాంతో బాధితులు వారి కోసం ఎదురు చూస్తున్నారు. ఆదివారం వారి ఆచూకీ తెలుసుకొని పట్టుకొని తమ డబ్బులు ఇవ్వాలని నిలదీశారు. తమ డబ్బులు ఇచ్చే వరకు వదిలేది లేదని భీష్మించారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయమై విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేస్తామని ఎస్‌ఐ యాదయ్య నచ్చజెప్పడంతో బాధితులు శాంతించారు.

రూ.కోటిన్నరతో ఉడాయించిన వడ్డీ వ్యాపారి

- న్యాయం చేయాలని మంత్రికి బాధితుల వేడుకోలు

నల్లగొండ/మాడ్గులపల్లి, జూలై 8 : వడ్డీ ఆశ చూపి కూలీలు దాచుకున్న డబ్బులతో ఉడాయించిన వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ మాడ్గులపల్లికి చెందిన బాధితులు సోమవారం రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కోరారు. మిర్యాలగూడలో నివాసముండే దాచేపల్లి గోవర్ధన్ మాడ్గులపల్లి మండలానికి చెందిన 150 మంది వద్ద రూ.1.50 కోట్లు తీసుకున్నాడని.. తర్వాత డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని బాధితులు మంత్రికి నల్లగొండలోని క్యాంపు కార్యాలయంలో కలిసి విన్నవించారు. వడ్డీ వ్యాపారి నుంచి తమకు డబ్బులు ఇప్పించి న్యాయం చేయాలని వేడుకున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెంటనే స్పందించి జిల్లా ఎస్పీ, మిర్యాలగూడ డీఎస్పీతో ఫోన్లో మాట్లాడారు.డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న గోవర్ధనను వెంటనే అరెస్ట్ చేసి అతడి ఆస్తులను సీజ్ చేయాలని సూచించారు.

రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలని వీఆర్వోల వినతి

నల్లగొండ, జూలై 8: గ్రామ రెవెన్యూ వ్యవస్థను మళ్లీ ప్రవేశపెట్టి ఇతర శాఖల్లో సర్దుబాటు చేసిన వీఆర్వోలను తిరిగి రెవెన్యూ శాఖలో తీసుకోవాలని తెలంగాణ రెవెన్యూ ఆఫీసర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ సమస్యను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.